TGTEL/26/A0372

# మన మహతి న్యూస్
## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 13 శనివారం, ఫిబ్రవరి 07, 2026 , పేజీలు - 6 వెల: 4/- manamahatinews.com

# కాంగ్రెస్ బీజేపీలు తెలంగాణకు చేసిందేమీ లేదు

- హామీల అమలు పరిపాలన వైఫల్యాలతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తోంది
- కులమతాల పేరుతో ఓట్లు అడుగుతూ బీజేపీ ఎన్నికలప్పుడు ఓట్లు వేయించుకుంటది
- మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ కి ఓటు వేసి కేసీఆర్ మరోసారి సీఎం చేసుకునే ప్రస్థానాన్ని ప్రారంభించాలి
- ఆరు గ్యారెంటీలు, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కావాలంటే ఆ పార్టీని ఓడించాలి
- వేములవాడలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్



**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 6/వేములవాడ :** కాంగ్రెస్ పార్టీ, బీజేపీ తెలంగాణకు చేసిందేమీ లేదని, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలో వేములవాడ పట్టణంలో శుక్రవారం నిర్వహించుకుని మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, బీజేపీ కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు చేస్తున్న అన్యాయాలపైన విరుచుకు పడ్డారు. కాంగ్రెస్ పార్టీ దొంగ మాటలతో అధికారంలోకి వచ్చి అడ్డగోలు హామీలు చెప్పి పదవి ఎక్కిన తర్వాత ప్రజల్ని మోసంచేస్తున్నదన్నారు.వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎన్నికల సందర్భంగా బాండ్ పేపర్ మీద రాసి ఇచ్చి ఆరు గ్యారెంటీలు అన్నింటిని వంద రోజుల్లో అమలు చేస్తానని చెప్పిన విషయాన్ని ఆ సందర్భంగా ఆది శ్రీనివాస్ ఇచ్చిన బాండ్ పేపర్ ని ప్రజల ముందు చూపిస్తూ కేటీఆర్ మాట్లాడారు. ఈసారి తనకు ఓటు వేయకుంటే చనిపోతానని నాలుగు సార్లు ఓడిపోయినా అని చెప్పి సానుభూతి డైలాగులతో ఆరోజు ప్రజలను మభ్యపెట్టిన ఆది శ్రీనివాస్ ఆ తర్వాత హామీల అమలు నుంచి మొదలుకొని అభివృద్ధి వరకు అడ్రస్ లేకుండా పారిపోయాడన్నారు. మరోవైపు కేవలం మంత్రి పదవి కావాలన్న ఉద్దేశంతో రేవంత్ రెడ్డి కాళ్లు పట్టుకుంటున్న ఆది శ్రీనివాస్ వేములవాడ నియోజకవర్గానికి ఏమి చేశారో చెప్పాలన్నారు.ఇస్తామన్న ఆరు గ్యారెంటీలలో కనీసం ఒక్కదాన్నైనా అమలు చేశారా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. ఒకవేళ ఇన్ని రకాల మోసాల తర్వాత, ద్రోహాల తర్వాత కూడా ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ప్రజలకు మేము చేస్తున్నదే సరైంది అని, ప్రజలు కాంగ్రెస్ కి అనుకూలంగా తీర్పు ఇస్తున్నారని రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తున్నదని, హామీల అమలు పైన భవిష్యత్‌లోనూ దృష్టి పెట్టే అవకాశమే ఉండదని కేటీఆర్ హెచ్చరించారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన హామీలు ముఖ్యంగా రూ.4వేల పింఛన్, ఆసరా పింఛన్ నుంచి మొదలుకొని రైతు భరోసా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, తులం బంగారం రావాలన్నా ఖచ్చితంగా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలని, అప్పుడే తాము చేస్తున్న మోసాల పైన ప్రజలు కోపంగా ఆగ్రహంగా ఉన్నారన్న విషయాన్ని తెలుసుకుంటుందన్నారు.

## టీజీ ఐసెట్ 2026 నోటిఫికేషన్ విడుదల



**రామగిరి, ఫిబ్రవరి 06 :** టీజీ ఐసెట్ 2026 నోటిఫికేషన్ విడుదలైంది. తెలంగాణ ఉన్నత విద్యా మండలి తరపున, నల్లగొండలోని ఎంజీయూ నోటిఫికేషన్‌ను వెల్లడించింది. అభ్యర్థులు అధికారిక పరీక్ష అభ్యర్థులు షెడ్యూల్ ప్రకారం దరఖాస్తు చేసుకోవాలి. అన్ రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులకు దరఖాస్తు రుసుం రూ.750, రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులు రూ.550 చెల్లించాలి. తెలంగాణలో ఎంబీఏ/ఎంసీఏ ప్రవేశాల కోసం ఎంజీయూ, నల్లగొండ మే 13 అలాగే 14 తేదీలలో టీజీ ఐసెట్ 2026 పరీక్షను నిర్వహించనుంది. 25 శాతం అర్హత కటాఫ్‌ను సాధించిన అభ్యర్థులు ప్రవేశ ప్రక్రియకు అర్హులుగా పరిగణించబడతారు. తెలంగాణలో ప్రవేశాల కోసం కేంద్రీకృత కౌన్సెలింగ్ ప్రక్రియను టీజీసీహెచ్ఈ ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహిస్తుంది. టీజీఐసెట్ ఫలితాలు ప్రకటించిన వెంటనే తెలంగాణ ఎంబీఏ ప్రవేశాల షెడ్యూల్ విడుదల అవుతుంది. ఈ కార్యక్రమంలో వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, టీఎస్ ఐసెట్ కన్వీనర్, ఎంజియూ రిజిస్టర్ పాల్గొన్నారు.

## తెలంగాణలో పేదరిక నిర్మూలనకు సరికొత్త పథకం

**ములుగు, ఫిబ్రవరి 6:** తెలంగాణలో పేదరికాన్ని నిర్మూలించేందుకు కొత్త పథకాన్ని ప్రారంభించనున్నట్లు రాష్ట్ర మంత్రి సీతక్క ప్రకటించారు. కేరళ రాష్ట్రంలో అమలు చేసిన 'కుటుంబశ్రీ' మోడల్‌ను అనుసరించి ఈ పథకాన్ని రూపొందిస్తున్నామని ఆమె తెలిపారు. కేరళలో సర్వే ద్వారా 65 వేల మంది అత్యంత పేదలను గుర్తించి.. వారిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చినట్లు చెప్పారు. తెలంగాణలోనూ అదే తరహాలో మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సర్వే చేయించి.. అత్యంత పేదరికంలో ఉన్నవారిని గుర్తిస్తామని వివరించారు.సర్వే తర్వాత ప్రతి కుటుంబానికి వారి అవసరాలకు తగినట్లు సహాయం అందిస్తామని సీతక్క చెప్పారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం పడినా చొరవ తీసుకుంటామన్నారు. అంతేకాకుండా.. దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ఇతర సంస్థలు, శ్రీమంతుల సహకారం తీసుకుంటామని తెలిపారు. త్వరలోనే మార్గదర్శకాలు రూపొందించి కార్యక్రమాన్ని అమలు చేస్తామని ప్రకటించారు. ఇప్పటికే మహిళా సంఘాలను బలోపేతం చేస్తున్నామన్నారు. ఈ కొత్త పథకం ద్వారా తెలంగాణను పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలనేది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.



## మరో మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీ ప్రకటన



**హైదరాబాద్:** మరో మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీని ప్రకటించనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వెల్లడించారు. తన రాజకీయ భవిష్యత్తుకు సంబంధించిన కీలక నిర్ణయాన్ని సరైన సమయంలో తీసుకుంటానని చెప్పారు. తనకు సెంటిమెంట్ ఎక్కువన్న ఆమె.. మంచి మూహూర్తం కోసం ఎదురు చూస్తున్నానని తెలిపారు. కొంత కాలం గడిచిన తర్వాత తన బలం ఏంటో అందరికీ అర్థమవుతుందని కవిత వ్యాఖ్యానించారు. ప్రజలే తనను నాయకురాలిగా తీర్చిదిద్దాలని, వారి మద్దతే తనకు అసలైన బలమని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌తో తనకు ఒరిగిందేమీ లేదని స్పష్టం చేసిన కవిత.. భవిష్యత్తులో తన రాజకీయ ప్రయాణం పూర్తిగా ప్రజల మద్దతుపైనే ఆధారపడి ఉంటుందన్నారు.ఈ క్రమంలోనే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు ఎందుకు ప్రచారం చేయడం లేదని కవిత ప్రశ్నించారు. జాగృతి సంస్థ పోటీ చేస్తున్న ప్రాంతాల్లో హరీశ్ రావు ఎందుకు తిరుగుతున్నారని నిలదీశారు. అలాగే కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గానికే ఎందుకు పరిమితమయ్యారని ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు.తనపై విమర్శలు చేస్తున్న వారిపై కవిత ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'గుంటనక్క, గూఢాచారి' వంటి పేర్లు వారికి నప్పుతాయి కాబట్టే అలా పిలుస్తున్నానన్నారు. రాజకీయాల్లో విమర్శలు సహజమేనని, కానీ వ్యక్తిగత ఆరోపణలు చేస్తే తాను కూడా మౌనంగా ఉండబోనని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో తన రాజకీయ వ్యూహం మరింత స్పష్టంగా ఉంటుందని, కొత్త పార్టీ ప్రకటనతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చ మొదలవుతుందన్న కవిత వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యం సంతరించుకున్నాయి


## కేసీఆర్, కేటీఆర్‌లను అరెస్టు చేస్తారనే కాళేశ్వరం ప్రాజెక్టు విచారణను సీబీఐకి అప్పగించాం

- 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో నిజామాబాద్ మురికి కూపంగా మారింది
- కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా నిజామాబాద్‌కు ఏం చేయలేదు
- నిజామాబాద్ సభలో సీఎం రేవంత్ రెడ్డి



**నిజామాబాద్ :** లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని బీజేపీ చెప్పిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేటీఆర్, కేసీఆర్‌ను అరెస్టు చేస్తారని కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగిస్తే ఇంతవరకు అతి లేదు గతి లేదని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్‌లను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. అసలు కిషన్‌రెడ్డి ఎందుకు కాపాడుతున్నారు? అని ప్రశ్నించిన సీఎం కిషన్‌రెడ్డి కల్వకుంట్ల కిషన్‌రావుగా మారారని ధ్వజమెత్తారు. ఎప్పుడో కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టులు ఎలా ఉన్నాయి, మీరు కట్టిన ప్రాజెక్టులు ఎలా ఉన్నాయి? అని ప్రతిపక్షంపై ప్రశ్నలు సంధించారు. నిజామాబాద్ జిల్లా బర్దిపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. ఫిబ్రవరి 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా తెలంగాణకు గొప్ప నాయకులను అందించిందని, మున్సిపల్ ఎన్నకల్లో విలక్షణమైన తీర్పు ఇవ్వాలని జిల్లా ప్రజానికాన్ని కోరారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో నిజామాబాద్ మురికి కూపంగా మారిందన్న ఆయన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా ఇందూరుకు ఏం చేయలేదన్నారు. కాళేశ్వరంపై కేంద్రప్రభుత్వం చర్యలు ఏమైయ్యాని బీజేపీని అడుగుతున్నట్లు చెప్పారు. మళ్లీ అధికారంలోకి కాంగ్రెస్ : నిజామాబాద్ పసుపు బంగారంతో పోటీ పడేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇక్కడి వ్యవసాయం తెలంగాణకే కాదు దేశానికే ఆదర్శం అని కొనియాడారు. నిజామాబాద్ రైతుల పోరాటం దేశానికే ఆదర్శమని ప్రశంసలు కురిపించారు. 2028 ఎన్నికల్లో కాంగ్రెస్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు. నిజామాబాద్‌లోని ప్రాజెక్టుల పూర్తికి, అదనపు నిధులు ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. టీపీసీస అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్ సూచనలతో నిజామాబాద్‌లో అభివృద్ధి పనులు చేస్తున్నామని సీఎం తెలిపారు. నిధులు విడుదల చేసి మున్సిపాల్టీలను అభివృద్ధి చేయాలనుకున్నా, 90 శాతం మున్సిపాల్టీల్లో బీఆర్ఎస్ సభ్యులే ఉన్నారని అన్నారు. ఒకవేళ నిధులు ఇచ్చినా అభివృద్ధి చేస్తారనే నమ్మకం లేదని, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటేనే మున్సిపాల్టీల్లో వేగంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. నిజామాబాద్ కు ఏం తెచ్చారు : బీజేపీలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు పరపతి లేదని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. నిజామాబాద్‌ను ఎందుకు స్మార్ట్ సిటీగా ప్రకటించలేదు? అని ప్రశ్నించారు. బీజేపీ నేతలు తెలంగాణకు కేంద్రం నుంచి నిధులు తీసుకురావడం లేదని ఆక్షేపించారు. నిజామాబాద్‌కు ఏం తెచ్చారని ధర్మపురి అర్వింద్‌ను అడుగుతున్నట్లు చెప్పారు. తాను అందిరి వాడినని తనకు కులం, మతం లేదని సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభలో అన్నారు. అన్ని మతాలను, కులాలను సమన్వయం చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రెండుసార్లు ఎంపీగా గెలిపిస్తే నిజామాబాద్‌కు ధర్మపురి అర్వింద్ ఏం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందని బీఆర్ఎస్ వాళ్లు అంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా స్పందిస్తూ "లక్షల మందికి రేషన్ కార్డులు ఇచ్చాం, 3.17 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నాం, గ్రూప్-1 పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చామని స్పష్టం చేశారు."

## అదే నిజమైతే రాజీనామా చేస్తా



**సంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 6:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు సవాల్ విసిరారు. సంగారెడ్డి జిల్లాలోని సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో 54 మంది మృతి చెందిన విషయాన్ని గుర్తుచేస్తూ.. ఆ బాధిత కుటుంబాలకు రేవంత్ రెడ్డి ఒక్క రూపాయి కూడా పరిహారం ఇవ్వలేదని ఆరోపించారు. 'సిగాచి ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం ఇస్తే నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా' అని ఛాలెంజ్ చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే తాను ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా, మరుసటి రోజు మాత్రమే సీఎం వచ్చారన్నారు. కంపెనీ రూ.25 లక్షలు ఇచ్చినా.. రేవంత్ ఒక్క రూపాయి ఇవ్వలేదని విమర్శించారు.అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అనేక హామీలను గుర్తుచేస్తూ మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. పెన్షన్‌ను 4 వేల రూపాయలకు పెంచుతామని బాండ్ పేపర్‌పై రాసిచ్చినా అమలు కాలేదన్నారు. కళ్యాణ లక్ష్మి కోసం కేసీఆర్ ఇచ్చిన లక్షా 116 రూపాయల కంటే రేవంత్ తులం బంగారం అదనంగా ఇస్తానని చెప్పి మోసం చేశారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఫ్రీ బస్సు పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నారని.. పురుషుల బస్సు ఛార్జీలను డబుల్ చేశారని విమర్శించారు. ఇస్నాపూర్‌లో గత రెండేళ్లలో గజం రోడ్డు కూడా వేయలేదని, చిన్న డ్రైనేజీ కూడా కట్టలేదన్నారు. కరోనా సమయంలో కేసీఆర్ ప్రజలను కాపాడారని హరీశ్ రావు పేర్కొన్నారు.

## ధర్మాన్ని కాపాడుకోవడం ప్రతి హిందువు బాధ్యత



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హిందూ ధర్మ రక్షణపై సోషల్ మీడియా వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతి భక్తుడికీ తన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేస్తూ ఆయన ఒక సంచలన పోస్ట్‌ను పంచుకున్నారు. సాధారణంగా హిందువులు తమ దేవుళ్లను ఎవరైనా అవమానించినప్పుడు ఆ బాధను వ్యక్తిగతంగానే అనుభవిస్తూ, ఎవరు చేసిన కర్మను వారే అనుభవిస్తారనే ఉదాసీన వైఖరితో ఉంటారని, అయితే ఈ ధోరణి ఇకపై మారాలని ఆయన పిలుపునిచ్చారు. మనం కులాలు, ప్రాంతాలు, భాషల పరంగా విభజించబడి ఉన్నప్పటికీ, మనమంతా నమ్మే హిందూ ధర్మం ఒక్కటేనని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. మన విశ్వాసాలను ఉద్దేశపూర్వకంగా అవమానించినప్పుడు మౌనంగా ఉండటం సరికాదని, భక్తులుగా మాత్రమే కాకుండా ధర్మ రక్షకులుగా కూడా గొంతెత్తాలని ఆయన సూచించారు. తన సందేశం ఏ ఇతర మతాలకు వ్యతిరేకం కాదని, స్వధర్మాన్ని రక్షించుకోవడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని ఆయన వివరించారు. దేవుడిపై భయం, ధర్మంపై గౌరవం ఉన్న ప్రతి హిందువు ఇకపై బాధ్యతాయుతంగా స్పందించాలని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు.



# గీతం స్కాలర్ జి.రాంబాబుకు పీహెచ్.డీ.



**సంగారెడ్డి, ఫిబ్రవరి 06,మన మహతి న్యూస్:**ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థి రాంబాబు గుగులోతును డాక్టరేట్ వరించింది. 'సంభావ్య క్యాన్సర్ నిరోధక, సూక్ష్మజీవుల నిరోధక కారకాలుగా అజాహెటెరోసైకిల్ కలిగిన ఫార్మకోఫోర్ల రూపకల్పన, సంశ్లేషణ'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.ఈ అధ్యయనం ట్యూబులిన్ పై కోల్చిసిన్-బైండింగ్ సైట్ ను నిరోధించే నూతన మైక్రోట్యూబ్యూల్-టార్గెటింగ్ ఏజెంట్ల రూపకల్పన, సంశ్లేషణపై దృష్టి పెట్టినట్టు తెలియజేశారు. ఇది ఇప్పటికే ఉన్న క్యాన్సర్ వ్యతిరేక చికిత్సలతో సంబంధం ఉన్న ఔషధ నిరోధకత, విషాన్ని అధిగమించడానికి ఒక ఆశాజనక వ్యూహంగా పేర్కొన్నారు.ఈ అధ్యయనంలో సహజ ఫార్మకోఫోర్లచే ప్రేరణ పొందిన వినూత్నమైన పైరోలిడినిల్ బైంజైలమైన్ ఉత్పన్నాల అభివృద్ధి, జీవసంబంధమైన మూల్యాంకనం ఉంటుందని, ఇవి క్యాన్సర్ వ్యతిరేక సామర్థ్యాన్ని, ఔషధ పనితీరును పెంచే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయన్నారు. క్యాన్సర్ చికిత్స కోసం కొత్త సీస అణువుల ఆవిష్కరణకు ఈ పరిశోధన గణనీయంగా దోహదపడుతుందని భావిస్తున్నట్టు తెలిపారు.డాక్టర్ రాంబాబు సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రమాద నివారణకు హైవేపై బారికేడ్లు ఏర్పాటు



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం.హైవేలో ప్రమాదాల నివారణకు గ్రామ ప్రజల సూచనలతో ఎస్సై నవీద్ బారికేడ్లు ఏర్పాటు చేశారు. కృష్ణ మండలం పరిధిలోని హిందూపూర్ రోడ్డులో వేగ నియంత్రణకు పోలీస్ అధికారులు, బారికేడ్లు ఏర్పాటు చేశారు. ప్రమాదాల నివారణలో భాగంగా వేగాన్ని అదుపు చేసే నిమిత్తం బారికేడ్లు ఏర్పాటు చేశామని ఎస్ఐ నవీద్ తెలిపారు. సర్పంచ్ కె. అశ్విని మాట్లాడుతూ.. గ్రామ ప్రజల ప్రాణ రక్షణ కోసం నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

## బిజెపి తోనే అభివృద్ధి సాధ్యం.

### - మక్తల్ లో జోరుగా మున్సిపాలిటీ. ఎన్నికల ప్రచారం.




**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**
మక్తల్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా
శుక్రవారం 16వ వార్డు ఎల్బీ కాలనీ, అన్నంపల్లి వీధిలో
శ్రీమతి కొల్పూరు జయమ్మ కొండయ్య మద్దతుగా
ఇంటింటి ప్రచారం జోరుగా కొనసాగింది.
ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజలతో మమేకమై,
కమలం పువ్వుకు రెండో నెంబర్‌పై ఓటు వేసి
భారీ మెజార్టీతో శ్రీమతి కొల్పూరు జయమ్మ కొండయ్య గారిని
గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది.
ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,
16వ వార్డు కుటుంబ సభ్యులు పాల్గొని
ఇంటింటి ప్రచారాన్ని విజయవంతం చేశారు.

## రసవత్తరమైన పోటీకి నిలయం 38 వ డివిజన్



**మన మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ:** కొత్తగూడెం కార్పొరేషన్ కు ఎన్నికలు మొదటిసారిగా జరుగుతున్న ఈతరుణంలో అన్ని పార్టీల మధ్య పోటీ ఉత్కంఠభరితంగా మరియు ఆసక్తికరంగా ఉన్నది.ప్రధానంగా 38వ డివిజన్ అత్యంత ఆసక్తికరంగా కొనసాగుతున్నది.ప్రధాన పార్టీలన్నీ వారి వారి అభ్యర్థులను నిలబెట్టడం, వారి విజయానికి వ్యక్తిగతంగా శ్రద్ధ వహించటం ఈ వార్డు గెలవటమే,అన్ని పార్టీలు ఒక ప్రధాన గెలుపుగా భావించటం జరుగుతున్నది. ఈ డివిజన్లో నిలబడిన అభ్యర్థులు విద్యావంతులు,రాజకీయ వారసత్వం కలిగిన వారు కొందరైతే,విద్యా వ్యవస్థలో సేవలందించి పదవి విరమణ చేసిన వారు, మరియు కొత్తగా రాజకీయ రంగ ప్రవేశం చేసిన వారు మరి కొందరు.ఇది ఒక విచిత్రమైన కలయిక.అందుకే ఈ వార్డు అందరి దృష్టిని ఆకర్షించగలుగుతున్నది.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సునీల్ బిఆర్ఎస్ పార్టీలో చేరిక.





**సంగారెడ్డి, ఫిబ్రవరి 06,మన మహతి న్యూస్:**సంగారెడ్డి పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సునీల్ , యూత్ కాంగ్రెస్ రాజేష్ సంగమేశ్వర్ తన అనుచరులతో కలిసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారికి సమక్షంలో వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో నిజాయితీగా పనిచేసే నాయకులకు సరైన గుర్తింపు లేదని, అంతర్గతంగా స్వార్థ రాజకీయాలు పెరిగిపోయాయని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల అభివృద్ధిని పట్టించుకోని పార్టీలో కొనసాగడం వృథా అని భావించి, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రజల పార్టీ అని, కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఇచ్చే పార్టీ ఇదేనని అన్నారు. సునీల్ లాంటి అనుభవజ్ఞుల చేరికతో సంగారెడ్డి పట్టణంలో బిఆర్ఎస్ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. కార్యకర్తల పట్ల అహంకారం తో, హేళనగా మాట్లాడం వారి విజ్ఞతకే వదిలేస్తున్న. రానున్నది మన బిఆర్ఎస్ ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ ౧చీ+ూం రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్, ఇంచార్జి రాజనర్సు, డా.శ్రీహరి, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతనంగా చేరిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ అభ్యర్థి ని గెలిపిస్తే ఒక్కో వార్డుకు 8 కోట్ల రూపాయల తో అభివృద్ధి.

### - సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో జయా చైతన్య రెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి.







**సంగారెడ్డి, ఫిబ్రవరి 06, మన మహతి న్యూస్:**
సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో కాంగ్రెస్ పార్టీ దూసుకుపోతుంది. ఒక వైపు జగ్గారెడ్డి అభ్యర్థులకు, నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తుంటే మరో వైపు జగ్గారెడ్డి కూతురు యూత్ కాంగ్రెస్ జెనరల్ సెక్రటరీ జయా రెడ్డి ఇంటిటి ప్రచారం తో సంగారెడ్డి పట్టణాన్ని చుట్టేస్తున్నారు. ఇంకోవైపు డిసిసి అధ్యక్షురాలు, టీజిఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ఉదయం నుండి రాత్రి వరకు అందుబాటులో ఉంటూ ప్రచారాన్ని ముందుకు నడిపిస్తున్నారు.జయా చైతన్య రెడ్డి శుక్రవారం సంగారెడ్డి పట్టణం లో ని 1 ,2,3 వ వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ఇంటిటికి వెళ్లి అందరినీ పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా జయా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, మీ గల్లీ లో కూడా కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు. జగ్గారెడ్డి లాంటి నాయకుడు చాలా అరుదుగా ఉంటారని, అంతటి నాయకుడు మీకు అండగా ఉన్నాడని, కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటేసి ఆదరించాలని ఆమె ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి పట్టణం లో 17 వ వార్డు తో పాటు సదాశివపేట పట్టణం లోని ఒకటవ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. రానున్న మూడు సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని, ప్రజలు ఆలోచించి ఓటేయాలని సూచించారు..

## సమాఖ్య స్ఫూర్తి విరుద్ధంగా కేంద్ర చట్టాలు.సీఐటీయూ

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండలం. కేంద్ర బిజెపి సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా చట్టాలను సవరిస్తూ కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేస్తుందని సిఐటియు జిల్లా నాయకులు భరత్ కుమార్, గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షులు అశోక్ అన్నారు. మాగనూరు మండల కేంద్రంలో శుక్రవారం రోజుఎంపీడీవో కి కలిసి ఫిబ్రవరి 12 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ . గ్రామపంచాయతీ వర్కర్లకు కనీస వేతనం 26,000 అమలు చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ,పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత రిటైర్మెంట్ బెనిఫిట్ తదితర సమస్యలు పరిష్కరించాలని అదేవిధంగా బీజేపీ ప్రభుత్వం కేంద్ర, రాష్ట్ర, ఉమ్మడి జాబితాలోని కార్మిక చట్టాలను నియంతృత్వ, దౌర్జన్యపూరితంగా తన ఆధీనంలోకి తీసుకొని మార్చేసిందని విమర్శించారు . ఇది రాజ్యాంగంలోని ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీసే రాజ్యాంగ వ్యతిరేక చర్య అని విమర్శించారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ ఐఎల్ఓ సిఫారసులను సైతం పూచిక పుల్లలాగా తీసిపారేశారని



విమర్శించారు బ్రిటిష్ ప్రభుత్వంతో పోరాడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ చట్టం 1926 ప్రకారం యూనియన్ల ఏర్పాటు కార్మికుల హక్కుగా పొందారని, కానీ కేంద్ర ప్రభుత్వం సవరించిన కార్మిక చట్టాల ద్వారా సంఘం పెట్టుకునే హక్కు, నిరసనలు సమ్మె చేసే హక్కులపై ఉక్కు పాదం మోపుతున్నారని విమర్శించారు. హై ర్ అండ్ ఫైర్ పద్ధతిని తీసుకొచ్చి ఉద్యోగులకు మంగళం పాడారని, కోర్ ఆక్టివిటీలో సైతం విచ్చలవిడిగా కాంట్రాక్టుకు కార్మికులను నియమించుకోవడం చేశారని విమర్శించారు. ఈ విధానం వల్ల పెట్టుబడిదారులకు అనేక రేట్లు లాభాలు పెంచుకునేందుకు అవకాశం కల్పించారని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర జాబితాలో ఉన్నటువంటి అంశాలపై సైతం చట్టాలు చేయడం అన్యాయం అన్నారు. ఫిబ్రవరి 12 న జరగబోయే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగే కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు , కర్షకులు, వ్యవసాయ కూలీలు అత్యధిక సంఖ్యలో పాల్గొనీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్లు అరిఫ్, హనుమంతు, నరసింహులు, కాసిం, మారెమ్మ, మారెప్ప, సంగమ్మ, తిప్పమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### - ఐసిడిఎస్, సిడిపిఓ, సూపర్వైజర్లకు మల్లేశ్వరి కి సమ్మె నోటీస్ అందజేత

### - సీఐటీయూ జిల్లా అధ్యక్షులు గోవింద్ రాజ్

**మన మహతి.న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**
మక్తల్ పట్టణ కేంద్రంలో శుక్రవారం రోజు శిశు సంక్షేమ అధికారులకు సమ్మె నోటీస్ అందజేశారు. కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక, పారిశ్రామిక, విధానాల వల్ల ప్రజలు కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి జాతీయ కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు 2026 ఫిబ్రవరి 12 న ఒకరోజు దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని తెలిపారు. 29 కార్మిక చట్టాలు స్థానంలో కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లు అమల్లోకి తెస్తూ 2025 నవంబర్ 21 న ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం 2025 ను ఉపసరించుకోవాలని, పేదలకు పని గ్యారంటీ కల్పిస్తున్న



జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కొనసాగించాలని, పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనాలు 26వేల రూపాయలు పెంచాలని తదితర డిమాండ్లపై కేంద్ర కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నామని హక్కులపై నిరంతర దాడి కొనసాగించేందుకు తీసుకొస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే సమ్మెలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కేంద్ర బిజెపి తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడులకు వ్యతిరేకంగా కనీస వేతనాలు అమలుకై ఫిబ్రవరి 12న పోరుబాట పట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి విజయలక్ష్మి మక్తల్ ప్రాజెక్టు అధ్యక్షురాలు, నాయకురాలు ఎస్ మంజుల, యూనియన్ జిల్లా నాయకురాలు రాధిక, శ్రీలత, నరసింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఏటీఈసీ టేబుల్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ క్రీడల అధికారిని జ్యోతి

**పాల్గొన్న జిల్లా క్రీడల అధికారి గోపాలరావు, హెచ్ఎం చందు.**



**మన మహతి న్యూస్ పాల్వంచ** ఏటీఈసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేబుల్ క్యాలెండర్‌ను ఏటీఈసీ జిల్లా అధ్యక్షుడు బాలు నాయక్ ఆధ్వర్యంలో పాల్వంచ మండలం మోడల్ స్పోర్ట్స్ స్కూల్, కిన్నెరసాని నందు రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ క్రీడల అధికారిణి జ్యోతి ఆవిష్కరించారు. అనంతరం ఈ సందర్భంగా ఏటీఈసీ జిల్లా కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు బాలు నాయక్ మాట్లాడుతూ, ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న పీఆర్‌సీని తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే పండిట్, పీఈటీ పోస్టులను మంజూరు చేసి పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ భద్రాచలం జిల్లా క్రీడల అధికారి గోపాలరావు, హెచ్ఎం చందు, పి డి రాంబాబు, మారెప్ప తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం ఓటు వేయాలని అందుకోసం ప్రతి ఒక్కరు పనిచేయాలి.

**కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం మంత్రివర్యులు వాకిటి శ్రీహరి**

**మన.మహతి.న్యూస్.ప్రతినిధి.నారాయణపేట జిల్లా.**

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఆత్మకూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపరిశ్రమ, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరిఅభివృద్ధి కోసం ఓటు వేయాలని, అందుకోసం ప్రతిఒక్కరూ పనిచేయాలని వాకిటి శ్రీహరి పిలుపు

ఆత్మకూరు అభివృద్ధి కోసం పాటుపడుతున్న వారికి ధన్యవాదములుఅభివృద్ధి పథంలో ముందుకు పోయే ఆత్మకూర్ నిర్మాణంలో భాగస్వాములు కావాలనే కాంక్షతో ఉండాలి-మంత్రి వాకిటి శ్రీహరిఆత్మకూర్ స్థాయిని చరిత్రలో చిరస్థాయిగా నిలబెట్టుకుంటామని, ఆత్మకూర్ బిడ్డలు బానిసలు కాదు..ఆత్మగౌరవంతో బతుకుతారనే మార్పుకు వేయాల్సిన ఓటు ఇదీ. ఆత్మకూర్‌ను విచ్ఛిన్నం చేయాలనే శక్తుల చెంప చెల్లుమనేలా బుద్ధిచెప్పాలి-మంత్రి వాకిటి శ్రీహరిఆత్మకూర్ భవిష్యత్ ను చీకటిలోకి నెట్టివేసి, మీ పిల్లల భవిష్యత్ ను ఆగం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆత్మకూర్‌లో గెలువకుంటే ఆగంమయితది-మంత్రి వాకిటి శ్రీహరిఆత్మకూర్ లో పుట్టిన బిడ్డగా ఆత్మకూర్ అభివృద్ధి కోసం ఓటు వేయండి-మంత్రి వాకిటి శ్రీహరిఆత్మకూర్ అభివృద్ధి కోసం ప్రమాణం చేసి ఓటు వేయండి-మంత్రి వాకిటి శ్రీహరిప్రతి ఒక్కరూ ఆత్మకూర్‌ను ఆడుకున్నరు, ఆత్మకూర్ అస్థిత్వం లేకుండా చేశారు-మంత్రి వాకిటి శ్రీహరిఆత్మకూర్ బిడ్డలుగా మీకు సమయం వచ్చింది. ఆత్మకూర్ అభివృద్ధి కోసం ఓటు వేయండి-మంత్రి వాకిటి శ్రీహరిఆత్మకూర్‌ను రెవెన్యూ చేసే బాధ్యత నేను తీసుకుంటా-మంత్రి వాకిటి శ్రీహరిఓటు అడగటం ఒక కళ. ఓటు వేయించుకోవడం ఒక కళ. ఓటు వేసే వ్యక్తికి నమమ్మకం కలిగేలా మన ప్రచారం ఉండాలి. ఓటరును నమ్మించినప్పుడే ఓటు మనకు వేస్తారని..ఓటరును నమ్మించేవారు లీడర్ కాదని,



కాంగ్రెస్ కార్యకర్తకు మాత్రమే అదీ సాధ్యమవుతుంది.

ఓటరును నమ్మించి లీడర్ చేయడంలో కార్యకర్త ముందుంటాడు. ఆ ఓటు వేయించిన తర్వాత లీడర్లు అయితారు. కార్యకర్తలను మరిచిపోతారు. అందుకే ఏ కార్యకర్త వచ్చి పని అడిగిన క్షణాల్లో చేసి పెడుతున్నాను. ఎంతమందికి విశ్వాసం కల్పించి ఓటు వేయించాడో కార్యకర్తకు మాత్రమే తెలుస్తోంది.

కార్యకర్త మనం కోసం మిగతా పార్టీలతో కొట్లాడితే మనం మాత్రం కాలర్ ఎగిరేసుకోని ఫ్యాన్ కింద కూర్చుంటాం.

కుక్క ఎద్దుల బండి కింద ఉండి ఈ బండిని నేనే మోసే అంత పెద్దవాన్ని అయిన అని అనుకుంటుంది. ఎద్దుల బండి కింద ఉండే కుక్క వంటివాడు లీడర్ అయితే..ఎద్దుల బండి కార్యకర్త అని గ్రహించాలి. కార్యకర్తలు ఎద్దుల బండిలా ముందుకు పోతేనే మాలాంటి వాళ్లు లీడర్లుగా ఎదుగుతారు.

నేను ఏనాడూ లీడర్‌గా కాకుండా కార్యకర్తగానే వ్యవహరించాను. నేను మంత్రి అయినా, నేను మంత్రికావడానికి పనిచేసిన కార్యకర్తలే నాకు ముఖ్యం. నేను మీ కోసం పనిచేసేవాడిని.

మక్తల్, ఆత్మకూర్ మున్సిపాలిటీలను భానుచందర్ రెడ్డి గెలిపిస్తే, అమరచింతలో గెలువడం ఖాయమని నేను మాట ఇస్తున్నాను.

ఒక లక్ష్యం పెట్టుకుంటే మనం గెలిచేవరకు పనిచేయాలి-మంత్రి వాకిటి శ్రీహరిమీరు ఏ మాత్రం అలసత్వం చేసిన ఆత్మకూరుకు ద్రోహిగా మిగిలిపోతారు. రూ.400 కోట్లు తెచ్చి ఆత్మకూరు రూపురేఖలు మార్చినప్పుడు నేను మళ్లీ ఓటు అడుగుతా-మంత్రి వాకిటి శ్రీహరిఆత్మకూరుకు అన్నిరకాల రవాణా సౌకర్యాలు ఉన్నాయి కనుక ఆత్మకూరును రెవెన్యూ డివిజన్ చేయమని ప్రతి యువకుడు అడగవచ్చు. నేను మంత్రిగా కాకుండా ఓటేసిన దేవుళ్లకు సేవ చేయడానికి ఉన్నాను. నాకు, నా ఓటరుకు మధ్య గ్యాప్ ఉండొద్దని పనిచేస్తున్నా-మంత్రి వాకిటి శ్రీహరి

నా జీవితం, నా జీవన విధానం అంతా పేదవాడి దగ్గరే ఉండాలని తాపత్రయపడ్డా. అట్లనే ముందుకు పోతున్న

ఎమ్మెల్యే అయి, మంత్రి అయిన మీరు భిక్షమాత్రమేనని నేను విశ్వసిస్తున్నాను-మంత్రి వాకిటి శ్రీహరి

కార్యకర్త ఉంటేనే పార్టీ, పార్టీ అధికారంలో ఉంటేనే మనకు భవిష్యత్-వాకిటి శ్రీహరిపార్టీకి నష్టం జరిగేలా వ్యవహరిస్తే సహించేది లేదు మంత్రి వాకిటి శ్రీహరి

ఓటు అడిగే బలాన్ని మనం పెంచుకోవాలి-మంత్రి వాకిటి శ్రీహరిఆత్మకూరుకు బ్రిడ్జి మంజూరు అయ్యిందనే విషయాన్ని ప్రజలకు చెప్పాలిఆత్మకూరులో జరిగిన అభివృద్ధి గురించి ప్రతి గడపకు వెళ్లి చెప్పండి-మంత్రి వాకిటి శ్రీహరి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

# ముక్ ప్రజా గళం 2-వ వార్షికోత్సవ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన - విసన్నపేట తహసిల్దార్ లక్ష్మీ కళ్యాణి



**మన మహతి ప్రతినిధి భ్రమరాంబ విసన్నపేట న్యూస్ : ఫిబ్రవరి.7**

ముక్ ప్రజా ప్రజాగళం 2-వ వార్షికోత్సవ నూతన క్యాలెండర్ను విస్సన్నపేట తాసిల్దార్ వారి కార్యాలయంలో క్యాలెండర్ను ఆవిష్కరించిన విసన్నపేట తాసిల్దార్ లక్ష్మీ కళ్యాణి

ఈ సందర్భంగా. ఈ నూతన సంవత్సరంలో ఛానల్ మరి ఎంతో అభివృద్ధి చెంది అనేకులకు ఈ ఛానల్ ద్వారా మంచి జరగాలని కాంక్షించిన తాసిల్దార్ లక్ష్మీ కళ్యాణి

ఈ కార్యక్రమంలో ముక్ ప్రజా గళం యాంకర్ అండ్ ఎడిటర్ కె.భ్రమరాంబ,మూక్ ప్రజా గళం చైర్మన్ మెహర్ బాబా పాల్గొన్నారు.

# విద్యార్థులు మంచి అధికారులుగా తయారు కావాలి: జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**- జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా కోయగట్టు విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేత**

**- కోయగట్టు పాఠశాలకు స్వచ్ఛంద సంస్థ సేవలు విద్యార్థులకు సామగ్రి పంపిణీ**

**మన మహతి న్యూస్ పాల్వంచ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆధ్వర్యంలో, ఎం.పి.పి.ఎస్ కోయగట్టు ప్రధానోపాధ్యాయులు బిక్షం అధ్యక్షతన స్పందన కోసం హోప్ స్పందన స్వచ్ఛంద సంస్థ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని ఎం.పి.పి.ఎస్ కోయగట్టు పాఠశాల విద్యార్థులు మరియు అంగన్వాడి విద్యార్థులకు అవసరమైన బీరువాలు, కుర్చీలు, మెజాలు, వంట పాత్రలు, పరుపులు, సంచులు, బూట్లు, చెప్పులు, నోటు పుస్తకాలు, చిత్రలేఖన పుస్తకాలు, రాత సామగ్రి, ఆట వస్తువులు, యువతకు వాలీబాల్ క్రీడా సామగ్రిని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.

ఈ సందర్భంగా కోయగట్టు పాఠశాల నూతన భవనం నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సహాయ కలెక్టర్ సౌరభ్ శర్మ, జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారి శ్రీరామమూర్తి, సతీష్ కుమార్, సైదులు, రవికిరణ్ ఉపాధ్యాయులు, ఆర్ ఐ, అటవీ శాఖ రేంజర్, ఏ ఈ, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్ పాకాల వెంకట్రావు మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు అందుబాటులో నూతన ల్యాబ్‌లు : వీసీ ప్రతాప్‌రెడ్డి



**హనుమకొండ చౌరస్తా :** కాకతీయ విశ్వవిద్యాలయం భౌతికశాస్త్ర విభాగంలో రుసా ప్రాజెక్ట్‌లో భాగంగా కొత్తగా నిర్మించిన ఆధునిక ల్యాబ్‌లను విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్‌రెడ్డి ( ) ప్రారంభించారు. మాలిక్యూల్స్??, మెటీరియల్స్?? విశ్లేషణ కోసం 12 అత్యాధునిక ఇన్‌స్ట్రుమెంట్స్?? ఇన్‌స్టాల్ చేసినట్లు వెల్లడించారు. ల్యాబ్‌ల ఏర్పాటుకు రూ.1.7 కోట్లు ఖర్చు అయినట్లు సెంటర్ ఫర్ మాలిక్యూల్స్?? అండ్ మెటీరియల్స్?? ఫిజిక్స్??? డైరెక్టర్ ప్రొఫెసర్ బి.వెంకట్రామరెడ్డి తెలిపారు. ఫిజిక్స్???, కెమిస్ట్రీ, ఫార్మసీ, లైఫ్ సైన్సెస్ విభాగాల విద్యార్థులు, పరిశోధకుల కోసం అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఆధునిక సౌకర్యాల ద్వారా నూతన పదార్థాల విశ్లేషణ, పరిశోధన, వినూత్న అప్లికేషన్ల అభివృద్ధి చేసేందుకు ల్యాబ్‌లు ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం, డీన్ జి.హనుమంత్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి.మనోహర్, సహాబోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# "ఆలోచన కంటే గెలుపే ముఖ్యం. సదాశివపేటలో 26 వార్డులు కాంగ్రెస్‌దే కావాలి" -- జగ్గారెడ్డి.

**- మంజీరా నీటి పథకానికి రూ.200 కోట్లు, ఇల్లు లేని పేదలకు స్థలాలు.అభివృద్ధి హామీలతో కాంగ్రెస్ నేతల సమావేశం.**



**సంగారెడ్డి, ఫిబ్రవరి 06,మన మహతి న్యూస్:**

పాలిటిక్స్‌లో ఆలోచించడం కంటే గెలవడమే ముఖ్యమని, సదాశివపేట మున్సిపాలిటీలోని 26 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు తప్పనిసరిగా గెలవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జగ్గారెడ్డి అన్నారు. స్థానిక కాంగ్రెస్ నేతలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి వద్దకు వెళ్లి నిధులు తీసుకువచ్చి అన్ని వార్డులను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. 26 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే, మంజీరా నుంచి



నేరుగా సదాశివపేటకు నీరు అందించే మంజీరా నీటి పథకం కోసం రూ.200 కోట్ల నిధులు కోరుతానన్నారు. ప్రతి వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మహిళా సంఘాలకు భవనాలు, కమ్యూనిటీ హాళ్లు నిర్మించేందుకు కూడా సీఎం వద్ద నిధులు అడుగుతానని చెప్పారు. "జగ్గారెడ్డి మాట ఇచ్చాడంటే సీఎం రేవంత్ రెడ్డి కూడా ఒప్పుకుంటారు. నా మాటకు సీఎం విలువ ఇస్తారు" అని ఆయన వ్యాఖ్యానించారు. అయితే అన్ని వార్డుల్లో కాంగ్రెస్ గెలవకపోతే, గెలిచిన వార్డులకే నిధులు అడుగుతానని స్పష్టం చేశారు. 2013లో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇచ్చానని గుర్తుచేసిన ఆయన, ప్రస్తుత ఎమ్మెల్యే ఆ భూమిలో కొంత భాగం గాయబ్ చేశారని ఆరోపించారు. సిద్దాపూర్‌లో 5,500 మందికి పట్టాలు ఇచ్చామని, ప్రస్తుతం ఉన్న భూమిలో 2,100 మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వొచ్చని తెలిపారు. మిగతా వారికి నిజాంపూర్ రోడ్ వద్ద స్థలాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌తో మాట్లాడినట్లు చెప్పారు. ఇల్లు లేని పేదలకు స్థలాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, ఇంచార్జ్ మంత్రి వివేక్‌లకు ఇప్పటికే వివరించానని తెలిపారు. వారితో మాట్లాడిన తర్వాతే సిద్దాపూర్‌లో సర్టిఫికెట్లు పొందిన వారితో సమావేశం నిర్వహించానని చెప్పారు. ఈ అంశాలను ప్రజలకు వివరించి ఓట్లు అడగాలని స్థానిక నాయకులకు సూచించిన జగ్గారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీ గెలుపోటములు ప్రజలు మరియు కాంగ్రెస్ నాయకుల చేతుల్లోనే ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని, ఎవరు తెర వెనుక ఓటమికి ప్రయత్నించినా తన దగ్గరకు రానివ్వనని, కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

# సినీ నటుడు మోహన్ బాబు ను అరెస్ట్ చేయాలి - తిరువూరు ఎస్.ఎఫ్.ఐ

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్:ఫిబ్రవరి.7**

తిరుపతిలోఎస్ఎఫ్ఐ నేతల ను కిడ్నాప్ చేసి హత్యా ప్రయత్నం చేసిన సినీనటుడు మోహన్ బాబును అరెస్ట్ చేయాలని ఎస్ఎఫ్ఐ తిరు వూరు మండల కమిటీ ఆధ్వ ర్యంలో విద్యార్థులు తిరు వూరు బోసుబొమ్మ సెంటర్లో ఆందోళన చేశారు.

మోహన్ బాబు తనయూని వర్సిటీలో చదువుతున్న విద్యార్థుల నుండి అధికంగా వసూలు చేసిన ఫీజులను తిరిగి చెల్లించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ మోహన్ బాబు చెల్లించ నందున ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులతో కలిసి ఈనెల మూడో తేదీన తిరుపతి కలెక్టర్ కార్యాల యానికి ధర్నాకు వెళు న్న క్రమంలో ఎస్ఎఫ్ఐ నేతలను మోహన్ బాబు తన బౌన్సులర్లు ద్వారా కిడ్నాప్ చేయించి నారావారిపాలెంలోని తన ఫామ్ హౌస్ లో బంధించి చిత్ర హింసలు పెట్టారు. ఇద్దరి నేతలను తీవ్రంగా కొట్టి హత్య చేసే ప్రయత్నంలో అప్పటికే సమాచారం తెలుసుకున్న పోలీసులు వెళ్లి ఆ ఇద్దరు నేతలను కాపాడి బౌన్స్ లర్లను అదుపు లోకి తీసుకున్నారు.




పోలీసులు మోహన్ బాబు పైన, కొడుకు విష్ణు పైన మరో కొంతమంది పైన కేసు నమోదు చేశారు. అయినా వారిని నేటి వరకు అరెస్టు చేయక పోవడంతో విద్యార్థులు ఆందోళన చేపట్టారు. మోహన్ బాబును అతని వర్గీ యులను వెంటనే అరెస్ట్ చేసి విద్యార్థుల నుండి అదనంగా వసూలు చేసిన ఫీజులను చెల్లించాలని బోసు బొమ్మ సెంటర్లో జరిగిన ఆందోళనలో విద్యార్థులు నినాదాలు చేశారు.

# నరసాపురం గ్రామంలో శ్రీ సూర్య లక్ష్మీనారాయణ దేవాలయం బ్రహ్మోత్సవాల్లో- గొట్టేటి సుబ్రహ్మణ్యం దంపతులు

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ విస్సన్నపేట న్యూస్ : ఫిబ్రవరి.7**

విస్సన్నపేట మండలం నరసాపురం గ్రామంలోని శ్రీ సూర్య లక్ష్మి నారాయణ దేవాలయం బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు.స్వామి వారి శాంతి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కళ్యాణం లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గోట్టేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు (బుడ్డయ్య) దంపతులు మరియు గ్రామ ప్రముఖులు పీటల మీద కూర్చొని ఘనంగా నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేసిన ఆలయ అభివృద్ధి కమిటీ.భారీగా తరలి వచ్చిన భక్తులు క్యూ లైన్ లో స్వామి వారిని దర్శించుకొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారుదాదాపుగా 10.వేల మందికి పైగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.నరసాపురం గ్రామం తెలంగాణ రాష్ట్రం సరిహద్దును ఉండటం వలన రెండు రాష్ట్రాల ప్రజలు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించు కొన్నారు.




# సంగారెడ్డి పట్టణం 15వ వార్డులో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది.

**- బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి అశ్విని -- శ్రవణ్ కుమార్ కు - మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.**









**సంగారెడ్డి, ఫిబ్రవరి 06,మన మహతి న్యూస్:**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.900 కోట్ల రూపాయలతో సాగిన అభివృద్ధి పనులే నేటికీ కనిపిస్తున్నాయనీ,గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని తీవ్ర విమర్శలు చేశారు.ప్రజల సంక్షేమం, క్షేమమే బిఆర్ఎస్ లక్ష్యమని, అభివృద్ధి కావాలంటే మళ్లీ బిఆర్ఎస్‌కే అవకాశం ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోమాజీ రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్ రెడ్డి,మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి,ఇంచార్జి రాజనర్సు,డా. శ్రీహరి,మందుల వరలక్ష్మి,ఎస్కే రషీద్, విఠల్, మల్ల గౌడ్తో పాటువార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సంగారెడ్డి భవిష్యత్తుపై ఆలోచించాల్సిన సమయం వచ్చింది

**రాను రాను హిందువుల సంఖ్య తగ్గిపోతుంది -**

**- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.**

**నాల్ సాబ్ గడ్డగా సంగారెడ్డి మారనివ్వం.**

**కమలం గుర్తే శ్రీరామ రక్ష.**

**కమలం గుర్తే శ్రీరామ రక్ష**

**భావితరాల భద్రత, సంస్కృతి పరిరక్షణ కోసం కమలం గుర్తుకు ఓటేయాలి.**

**సాహితీ -- రామును భారీ మెజారిటీతో గెలిపించాలి.**

**12వ వార్డులో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో.**

**మెదక్ ఎంపీ రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు.**

**సంగారెడ్డి, ఫిబ్రవరి 06,మన మహతి న్యూస్:**

సంగారెడ్డి పట్టణంలో 12వ వార్డులో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఘాటుగా స్పందించారు."రాను రాను హిందువుల సంఖ్య తగ్గిపోతున్న పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. సంగారెడ్డి ఏ దిశగా వెళు ుందో ప్రతి ఒక్కరూ ఒకసారి ఆలోచించాల్సిన అవసరం ఉంది" అని ఆయన అన్నారు.సంగారెడ్డి నాల్ సాబ్ గడ్డగా మారే పరిస్థితి ఎట్టి పరిస్థితుల్లోనూ రాకూడదని స్పష్టం చేస్తూ,సంస్కృతి, సంప్రదాయం, భద్రత, అభివృద్ధికి కమలం గుర్తే శ్రీరామ రక్ష అని ఆయన పేర్కొన్నారు.భావితరాలు ప్రశాంతంగా, గౌరవంగా జీవించాలంటే కమలం గుర్తుకు ఓటు వేసి బీజేపీ అభ్యర్థులను




గెలిపించాల్సిందే అని ప్రజలకు పిలుపునిచ్చారు.ప్రజలంతా ఒక్కటై బీజేపీకి మద్దతు తెలపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.




# కథ విందువా.. నా కథ విందువా!



ఓ సంక్రాంతి సెలవుల్లో అక్కా, నేనూ మాత్రమే కాదు, పెండ్యాల నుండి ఇంద్రాణి కూడా వచ్చింది. వాళ్లిద్దరూ రోజూ కాలేజీలో కలుస్తూనే ఉంటారు గానీ, నేను మళ్లీ ఎండాకాలం సెలవుల దాకా కలవను కదా! అని వచ్చి ఓ పదిరోజులుంది.

నేను తనను ఎప్పుడూ 'అక్కా' అని పిలవలేదు. అక్క 'ఇందూ' అంటే నేను ' ఇంద్రాణీ' అని పిలిచేదాన్ని. మేము చాలా స్నేహంగా ఉండేవాళ్లం. ముచ్చట్లు, నవ్వులు, ఆటలు, అల్లరి... చెప్పలేనంత హడావుడిగా వుండేది. ఓ రోజు హై స్కూల్లో వాళ్ల క్లాస్‌మేట్ వెంకటేశ్వర్లు మా ఇంటికి వచ్చాడు. మా ఇంటికి ఏ మగపిల్లలు వచ్చినా నాన్న ఎలాంటి అభ్యంతరాలు, అనుమానాలు వ్యక్తం చేయడం గానీ, గూఢచారి పనులు చేయడం గానీ జరిగేది కాదు. అమ్మ కూడా వాళ్లు వెళ్లిపోయినాక మాత్రమే విషయమేమిటి అని తెలుసుకునేది.

ఇంతకూ వెంకటేశ్వర్లు ఓ కథ రాసి పట్టుకొచ్చాడు. వస్తూనే 'సంధ్యారాణీ! నేనొక కథ రాసిన! ఒకసారి చదివి కొంచెం ఫెయిర్ చేసి పెడుతవా?' అని అడిగాడు. ఇంద్రాణిని చూసి 'ఓ, నువ్వు గూడ ఇక్కడ్నే ఉన్నవా? ఇద్దరిట్ల ఎవరన్న రాసి పెట్టుండి' అన్నాడు. వెంకటేశ్వర్లు క్లెవర్ స్టూడెంట్. నాకు వెంటనే ఆ కథేమిటో చదవాలనిపించింది. కానీ, అతను నన్నూ, నా కథలు చదివే నైపుణ్యాన్నీ ఏ మాత్రం గుర్తించకుండా నన్నొక బచ్చా ( బచ్చీ అనాలేమో కదా!) లాగా చూసి ఏ మాత్రం లెక్కజేయకపోవడం నాకు నచ్చలేదు. ఇంద్రాణి అప్పటికే కథ చదవడం మొదలు పెట్టింది కూడా. 'ఏడ జైన్ అయినవ్?' అని నా శ్రేయోభిలాషిలా నన్ను అడిగాడు వెంకటేశ్వర్లు. 'హైదరాబాద్'అని నేను చెప్పాను. 'హైద్రాబాదుల ఏడ?' అన్నాడు. 'రెడ్డి కాలేజ్' చెప్పాను.'అంటే కో ఎడ్డా?' అని చాలా కంగారుపడ్డాడు. 'కాదు, విమెన్స్ కాలేజీ' అన్న! 'గదే చూస్తాన, రెడ్డి కాలేజి అంటే గరల్స్‌ది అనిపిస్తలేదు. మీ అక్కను ఉమెన్స్ కాలేజీల ఏసి నిన్ను గట్ల జేస్తరా అనుకుంటాన' అన్నాడు ఏదో ప్రమాదం తప్పిపోయినట్టుగా. 'అయిన సుత గంత దూరం ఎందుకు పోయినవ్?' అన్నాడు మళ్లీ. 'మరి హైద్రాబాదు గక్కడ్నే ఉన్నది, ఏం జేద్దాం?' అన్నాను నేను. 'గట్ల గాదు, మీ అక్క హన్మకొండ, నువ్వు హైద్రాబాదు ఉండేదానికంటే ఇద్దరు హన్మకొండల ఒక్క కాడ్నే ఇల్లు కిరాయికి తీస్కోని ఉండొచ్చు గద మంచిగ!' అని సలహా ఇచ్చాడు. 'మాకు వంట రాదు గద, ఎట్ల? అయినా మా అమ్మానాన్న గక్కడ్నే జాయిన్ జేసిన్రు ఏం జేస్తం?' అన్నాను నేను.ఈ లోగా ఇంద్రాణి కథ మొత్తం చదివాక అక్కకు ఇస్తే అక్క చదవడం మొదలుపెట్టింది. ఇంద్రాణి నా వైపు చూసింది ' ఇక చూస్కో!' అన్నట్టుగా. 'అవును గానీ, వెంకటేశ్వర్లూ.. నువ్వు కథలు గూడ రాస్తున్నావా?' అంటూ ప్రారంభించి 'అబ్బో, పెద్ద రచయితవు అయినాక మేం యాదికుంటమా? అప్పుడు నీ ఆటోగ్రాఫన్న ఇస్తవో లేదో! ఇప్పుడే తీసుకోవాలె!' అంటూంటే అతను మెలికలు తిరిగిపోయాడు. 'ఇంతకూ నీకు కథలు ఉత్తమ పురుషల రాసుడు ఇష్టమా? ప్రథమ పురుషలనా? ఎట్లాటి కథలిష్టం? కామెడినా, ట్రాజెడీనా, లవ్‌స్టోరీలా?పౌరాణిక, చారిత్రక, సామాజిక కథలల్ల ఏవి ఎక్కువ రాయాల్ననుకుంటున్నవ్?' అంటూ ప్రశ్నల్తో చంపేసేసరికి వెంకటేశ్వర్లు ఊహించని ఈ ఎదురుదాడికి జవాబు చెప్పలేకపోయాడు. 'ఇంతకు ఇది కొత్త కథ తీరుగ లేదు, ఇది 'మంచి మనసులు' సిన్మా కథ గదా! కాకపోతె ఆ సిన్మాల నాగేశ్వర్ రావు తనకు పెండ్లయిందని సావిత్రికి అబద్ధం చెప్తడు, నీ కథల అదేం వుండదు. అండ్ల హీరో, హీరోయిన్ ప్రేమించుకుంటరు గానీ, పెండ్లి చేసుకోరు. నీ కథల జేసుకుంటరు. హీరో చదువుకోవడానికి సిటీకొచ్చి హీరోయిన్ ఇంట్ల ఉండుడు, వాండ్లు ప్రేమించుకునుడు అన్నీ సేమ్! అయినా గూడ గా పాత బ్లాక్ అండ్ వైట్ సిన్మా ఎందుకు? కొత్త కలర్ సిన్మాల తీరుగ ఏదన్న ట్రై జెయ్యకపోయినవా?' అని అంటుంటే వెంకటేశ్వర్లు దిక్కులు చూడటం మొదలుపెట్టాడు.ఆలోగా అక్క కూడా కథ చదివేసింది. 'ఇగో వెంకటేశ్వర్లూ! నీ రైటింగ్ బాగుంటది. నా రైటింగ్ అంత గొప్పగ వుండదని నీకు తెలుసు. మరి నువ్వు రాసిన కథ నేను ఫెయిర్ చేసుడేంది చెప్పు! దానికన్న 'నేనొక కథ రాసిన, చదివి ఎట్లున్నదో చెప్పు'మంటే చెప్పుతం గద! గీ ఫేర్ జేసుడు, గిదంత ఏంది? అయినా గూడ కాపీకథ కాకుండ కొత్త కథ ఏదన్న రాయి, చదివి చెప్పుతం' అన్నది. 'అది గాక నీ కథల లాజిక్ గూడ మిస్ అయ్యింది' అని అక్క అనగానే వెంకటేశ్వర్లు రోషంగా 'కథలల్ల లాజిక్ ఏముంటది? కథంటేనే ఊహించి పుట్టిచ్చుడు గద!' అన్నాడు.'అవునుగానీ, నీ కథల హీరో, హీరోయిన్ ఒక్కూరోళ్ళే! హీరోయిన్ చదువు కొరకు సిటీకి పోతె హీరో కూడా చదువుకునేటందుకు అదే సిటీకి పొయ్యి ఇల్లు కోసం ఎతుక్కుంటు హీరోయిన్ తండ్రిని కలిసి ఆయన చెప్పంగనే వీళ్లింట్ల అవుట్ హౌస్‌ల వుంటడు. హీరో, హీరోయిన్ తరువాత ప్రేమించుకుంటరు! అది వేరే సంగతి గానీ, మరి ఒక్కూరోళ్లు అయినపుడు మొదలు చూసినపుడు వాళ్ల నాన్నకు తెలువకుంటే మానే గాని, హీరోయిన్ ఆ హీరోను గుర్తుపట్టదా?!దాన్నే లాజిక్ లేకపోవుడు అంటరు' అని వివరించింది అక్క.హన్మకొండల ఒక్క కాడ్నే ఇల్లు కిరాయికి తీస్కోని ఉండొచ్చు గద మంచిగ!' అని సలహా ఇచ్చాడు. 'మాకు వంట రాదు గద, ఎట్ల? అయినా మా అమ్మానాన్న గక్కడ్నే జాయిన్ జేసిన్రు ఏం జేస్తం?' అన్నాను నేను.ఈ లోగా ఇంద్రాణి కథ మొత్తం చదివాక అక్కకు ఇస్తే అక్క చదవడం మొదలుపెట్టింది. ఇంద్రాణి నా వైపు చూసింది ' ఇక చూస్కో!' అన్నట్టుగా. 'అవును గానీ, వెంకటేశ్వర్లూ.. నువ్వు కథలు గూడ రాస్తున్నావా?' అంటూ ప్రారంభించి 'అబ్బో, పెద్ద రచయితవు అయినాక మేం యాదికుంటమా? అప్పుడు నీ ఆటోగ్రాఫన్న ఇస్తవో లేదో! ఇప్పుడే తీసుకోవాలె!' అంటూంటే అతను మెలికలు తిరిగిపోయాడు. 'ఇంతకూ నీకు కథలు ఉత్తమ పురుషల రాసుడు ఇష్టమా? ప్రథమ పురుషలనా? ఎట్లాటి కథలిష్టం? కామెడినా, ట్రాజెడీనా, లవ్‌స్టోరీలా?పౌరాణిక, చారిత్రక, సామాజిక కథలల్ల ఏవి ఎక్కువ రాయాల్ననుకుంటున్నవ్?' అంటూ ప్రశ్నల్తో చంపేసేసరికి వెంకటేశ్వర్లు ఊహించని ఈ ఎదురుదాడికి జవాబు చెప్పలేకపోయాడు. 'ఇంతకు ఇది కొత్త కథ తీరుగ లేదు, ఇది 'మంచి మనసులు' సిన్మా కథ గదా! కాకపోతె ఆ సిన్మాల నాగేశ్వర్ రావు తనకు పెండ్లయిందని సావిత్రికి అబద్ధం చెప్తడు, నీ కథల అదేం వుండదు. అండ్ల హీరో, హీరోయిన్ ప్రేమించుకుంటరు గానీ, పెండ్లి చేసుకోరు. నీ కథల జేసుకుంటరు. హీరో చదువుకోవడానికి సిటీకొచ్చి హీరోయిన్ ఇంట్ల ఉండుడు, వాండ్లు ప్రేమించుకునుడు అన్నీ సేమ్! అయినా గూడ గా పాత బ్లాక్ అండ్ వైట్ సిన్మా ఎందుకు? కొత్త కలర్ సిన్మాల తీరుగ ఏదన్న ట్రై జెయ్యకపోయినవా?' అని అంటుంటే వెంకటేశ్వర్లు దిక్కులు చూడటం మొదలుపెట్టాడు.ఆలోగా అక్క కూడా కథ చదివేసింది. 'ఇగో వెంకటేశ్వర్లూ! నీ రైటింగ్ బాగుంటది. నా రైటింగ్ అంత గొప్పగ వుండదని నీకు తెలుసు. మరి నువ్వు రాసిన కథ నేను ఫెయిర్ చేసుడేంది చెప్పు! దానికన్న 'నేనొక కథ రాసిన, చదివి ఎట్లున్నదో చెప్పు'మంటే చెప్పుతం గద! గీ ఫేర్ జేసుడు, గిదంత ఏంది? అయినా గూడ కాపీకథ కాకుండ కొత్త కథ ఏదన్న రాయి, చదివి చెప్పుతం' అన్నది. 'అది గాక నీ కథల లాజిక్ గూడ మిస్ అయ్యింది' అని అక్క అనగానే వెంకటేశ్వర్లు రోషంగా 'కథలల్ల లాజిక్ ఏముంటది? కథంటేనే ఊహించి పుట్టిచ్చుడు గద!' అన్నాడు.'అవునుగానీ, నీ కథల హీరో, హీరోయిన్ ఒక్కూరోళ్ళే! హీరోయిన్ చదువు కొరకు సిటీకి పోతె హీరో కూడా చదువుకునేటందుకు అదే సిటీకి పొయ్యి ఇల్లు కోసం ఎతుక్కుంటు హీరోయిన్ తండ్రిని కలిసి ఆయన చెప్పంగనే వీళ్లింట్ల అవుట్ హౌస్‌ల వుంటడు. హీరో, హీరోయిన్ తరువాత ప్రేమించుకుంటరు! అది వేరే సంగతి గానీ, మరి ఒక్కూరోళ్లు అయినపుడు మొదలు చూసినపుడు వాళ్ల నాన్నకు తెలువకుంటే మానే గాని, హీరోయిన్ ఆ హీరోను గుర్తుపట్టదా?!దాన్నే లాజిక్ లేకపోవుడు అంటరు' అని వివరించింది అక్క.

'అయితె ఇది చిరంజీవులు, మంచి మనసులు మిక్సింగ్ అన్నట్టు. లేకపోతె ఫస్ట్ సగం ఓన్ కథ కావొచ్చు. అంతేనా?' అన్నది ఇంద్రాణి. అంత డైరెక్ట్ గా అటాక్ చేసేసరికి తట్టుకోలేక ఆ కథ రాసిన పేపర్లు అడిగి తీసుకుని వెంకటేశ్వర్లు ఒకటే పరుగు ! అయితే వారం రోజులకే మేము ఊహించని ఒక సంఘటన జరిగింది.'అయితె ఇది చిరంజీవులు, మంచి మనసులు మిక్సింగ్ అన్నట్టు. లేకపోతె ఫస్ట్ సగం ఓన్ కథ కావొచ్చు. అంతేనా?' అన్నది ఇంద్రాణి. అంత డైరెక్ట్ గా అటాక్ చేసేసరికి తట్టుకోలేక ఆ కథ రాసిన పేపర్లు అడిగి తీసుకుని

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com